**Plane crash kills Indian brothers**

# విమాన ప్రమాదంలో భారతీయ సోదరుల మృతి



డల్లాస్: ఫోర్ట్‌వర్త్ నగరానికి సమీపంలో జూలై 13వ తేదీన జరిగిన విమాన ప్రమాదంలో కార్తీక్ కళైవెల్వన్, ప్రతీక్ కళైవెల్వన్ అనే భారతీయులు, దుర్మరణం పాలయ్యారు. చెన్నైలో డెంటిస్ట్రీ చదువుతున్న ప్రతీక్ తన సోదరుడిని చూసేందుకు అమెరికా వచ్చారు. అతను తన సోదరుడు కార్తీక్‌తో కలిసి టెక్సాస్ నగరాన్ని విహంగ వీక్షణంగా చూపించేందుకు ఒక సింగిల్ ఇంజన్ విమానంలో వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. .



ప్రమాదంలో గాయపడిన కార్తీక్‌ను హెలికాప్టర్‌లో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతిచెందారు. ఈ ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న బీచ్‌క్రాఫ్ట్ విమానం కుడిరెక్క నేలను తాకి పేలిపోయిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానం నుండి భరించలేనంత శబ్దం వచ్చిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కార్తీక్ అతని తండ్రి వలె కమర్షియల్ పైలట్ కావాలనుకునేవాడు. ప్రమాద సమయంలో విమానంలోనే ఉన్న అమెరికా దేశీయుడు కాపీ బ్రివేగర్ కార్తీక్, ప్రతీక్‌లకు విమానం నడపడం నేర్పిస్తున్నాడు కార్తీక్, ప్రతీక్‌ల తండ్రి కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్‌లో పైలెట్‌గా పనిచేస్తున్నారు "జూలై 16వ తేదీకి ఆయన మృతదేహం స్వదేశం చేరవచ్చని భావిస్తున్నాము. ఆయన మృతదేహాన్ని స్వదేశానికి



తరలించడంలో కార్తీక్ స్నేహితులు కృషి చేస్తున్నారు. కార్తీక్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని తెలుపుతున్నాము" అని ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తోటకూర ఒక ప్రకటనలో తెలిపారు.